# 7 శనివారాల వ్రతం - వ్రత కథలు
# Saptha Sanivara vratham - Stories



**For demo video of this vratham, Visit Nanduri Srinivas Youtube channel**



# శ్రీ వెంకటేశ్వర అవతార ఘట్టం

శౌనకాది మునులతో సూత మహర్షి చెప్పిన శ్రీ వేంకటేశ అవతార కథ:

కలియుగం మొదలైనది. కలిదోష నివారణం కోసం మహర్షులందరూ నైమిశారణ్యంలో ఒక సత్రయాగం సంకల్పించారు. అయితే ఆ యజ్ఞఫలాన్ని ఎవ్వరికి ధారపోస్తే ప్రయోజనం కలుగుతుందని చర్చించారు. వారిలో భృగు మహర్షి "యజ్ఞఫలానికి త్రిమూర్తులైన బ్రహ్మ విష్ణు శంకరులలో ఎవరు తగినవారో నేను పరీక్షించి వస్తా" నన్నాడు. ఆయన మహాతపశ్శాలి. మునులంతా ఆమోదించారు.

ఆయన ముందుగా వెళ్ళి సత్యలోకం వెళ్ళాడు . బ్రహ్మ అతడి రాకను గమనించక, సరస్వతీ వీణా నాదంలో మునిగి ఉన్నాడు. దానితో భృగుమహర్షికి కోపం వచ్చి "మహా తపశ్శాలినైన నన్ను అతిథిగా మన్నించలేకపోయావు. సృష్టి కర్తనని అహంకరిస్తున్న నీకు భూలోకంలోఎక్కడా పూజా పురస్కారాలు లేకుండా పోవును గాక" అని శపించాడు.

తరువాత కైలాసానికి వెళ్ళాడు. అక్కడ పరమేశ్వరుడు పార్వతితో ఆనందనాట్యం చేస్తూ భృగువు రాకను గమనించలేదు. దానితో భృగుమహర్షి కోపంతో "శంకరా ! నీవు నాట్య విలాసాలలో మునిగి, మహాతపశ్శాలిని, అతిథిని అయిన నన్ను నిర్లక్ష్యం చేశావు కనుక, భూలోకంలో నీకు లింగరూపంలోనే కాని నిజరూపంలో ఆరాధన జరగకుండును గాక" అని శపించినాడు.

ఆ తరువాత వైకుంఠానికి వెళ్ళాడు . మాధవుడు పానుపుమీద పరుండి, తనకు పాదసేవ చేస్తున్న లక్ష్మీదేవితో చర్చలో ఉన్నాడు. మునిరాకను గమనించలేదు. భృగువు వెళ్ళి, "అతిథిగా వచ్చిన నన్ను అవమానిస్తావా?" అంటూ విష్ణుమూర్తి గుండెలమీద తన్నినాడు. ఒక్కసారిగా లోకాలన్నీ కంపించాయి. అయినా శ్రీమహావిష్ణువు రవ్వంత కూడా ఆగ్రహించక పరమశాంత స్వభావంతో లేచి మునికి నమస్కరించి "మునీంద్రా! మీ రాకచేత వైకుంఠం పావనమైనది. మీ రాకను గమనించని నా అవినయాన్ని మన్నించండి" అంటూ భృగుమహర్షికి పాదాలొత్తాడు. భృగుమహర్షికి గర్వభంగమైనది. విష్ణుమూర్తికి నమస్కరించి "ఓ దేవదేవా! మీవంటి సత్వగుణ సంపన్నులు పదునాలుగు లోకాలలోను లేరు. నా అహంకారాన్ని మన్నించండి. మీరే లోక సంరక్షణకు తగినవారు. కాబట్టి భూలోకంలో కలిప్రభావాన్ని నశింపచేసి ధర్మసంరక్షణచేసి, ప్రజల కష్టాలను తీర్చడానికి తప్పకుండా అవతరించాలి." అని ప్రార్థించి తిరిగి భూలోకానికి వచ్చి మునులతో "త్రిమూర్తులలోను పరమ శాంతమూర్తి శ్రీమన్నారాయణుడే. అతడే యజ్ఞఫలానికి అర్హుడు" అని తేల్చి చెప్పినాడు. మునులందరూ సత్ర యాగం చేసి ఆ ఫలాన్ని యజ్ఞపురుషుడైన మహా విష్ణువుకే ధారోపోసినారు.

అక్కడ వైకుంఠంలో లక్ష్మీదేవికి కోపం వచ్చింది. శ్రీహరి వక్షస్థలమే తన నివాసం. ఆ నివాసాన్ని ఒక ముని కాలితో తన్నినాడు.అందుకు శ్రీహరి కోపించక ఆయనకు చాలా మర్యాదలు చేసినాడు. భర్తయే తనను గౌరవించలేదు అని అలిగి భూలోకానికి ప్రయాణమైనది. లక్ష్మి లేని యిల్లు కళావిహీనమైనది. ఆమెను వెతికి తెచ్చుకోవడానికి భూలోకానికి ప్రయాణమైనాడు విష్ణువు . ఇంతలో భూదేవి వచ్చి "దేవా! కలియుగంలో అధర్మం పెరిగింది. పాపభారంమోయలేకపోతున్నాను. నువ్వు భూలోకంలో అవతరించి నన్ను కాపాడు." అని కోరింది. వెంటనే శ్రీ మహావిష్ణువు శ్రీనివాసుడనే పేరుతో భూలోకానికి దిగివచ్చి లక్ష్మికోసం వెతకడం ప్రారంభించాడు. శేషాద్రి కొండలలో ఒక పుట్టను నివాసంగా చేసుకున్నాడు.

శేషాద్రి పర్వతప్రాంతాలను పరిపాలిస్తూన్న మహారాజు ఆకాశరాజు. అతడు సంతానం లేక పుత్రకామేష్టి చెయ్యబోతూ భూమిని దున్నుతూండగా నాగలికి ఒక బంగారు పెట్టె తగిలింది. తెరచి చూడగా మహాలక్ష్మి కళతో ఒక బాలిక కనిపించింది. ఆకాశరాజు సంతోషపడి ఆ పిల్లకు పద్మావతి అని పేరుపెట్టుకొని అల్లారుముద్దుగా పెంచాడు. యుక్తవయస్సు వచ్చిన పద్మావతి ఒకసారి, శ్రీనివాసుని చూచి మోహించింది. తలిదండ్రులకు చెప్పింది. ఆకాశరాజు వచ్చి చూచి శ్రీనివాసుని తేజోవిశేషాలకు ఆశ్చర్యపడి అతడే శ్రీ మహావిష్ణువని భావించి పద్మావతినిచ్చి వివాహం చేశాడు.

ఆకాశరాజు తరువాత అతడి తమ్ముడు తొండమానుడు రాజైనాడు. శ్రీనివాసుడు వేంకటేశ్వరుడను నామంతో తిరుమల శిఖరాలమీద కలియుగాంతం వరకు నివసించాలని నిశ్చయించుకుని సాలగ్రామ శిలారూపుడై పద్మావతీ భూదేవులతో నివసించసాగినాడు. తొండమానుడు శ్రీ వేంకటేశునికి ఆలయం నిర్మించాడు. తనను సేవించే భక్తులకు కల్పవృక్షంలాంటివాడై శ్రీనివాసుడు ఇప్పటికీ భక్తులను సంరక్షిస్తూ అక్కడ నిలచిఉన్నాడు

శౌనకాది మహామునులంతా సూతుడు చెప్పింది విని , "వేంకటాచలం పై వెలిశాకా శ్రీనివాసుని అనుగ్రహం పొందిన వారెవ్వరైనా ఉంటే, వారి కథను వినిపించు" మని సూతిని అడిగారు. సూతుడు ఇలా చెప్పాడు

## కుమ్మరి భీము కథ

తిరుపతి మహాక్షేత్రమునకు సమీపమున నొక పల్లెలో "భీముడు అను కుమ్మరి వాడొకడు కలడు. అతడు పేదవాడు. కుండలను తయారుచేసి వానిని అమ్ముకొని జీవించెడివాడు. వానికి శ్రీ శ్రీనివాసుని పై భక్తి యెక్కువ. చిరకాలము దేవుని పూజింపవలయును అని యున్నను కుటుంబ పరిస్థితిని బట్టి వానికి అట్టి అవకాశముండెడిదికాదు. అందువలన తాను కుండలను తయారు చేయు ప్రదేశమున శ్రీ వేంకటేశ్వరస్వామివారి ప్రతిమనుంచుకొనెను. సారెపై కుండలను తయారుచేయునప్పుడు తన చేతికి అంటిన మట్టిని పుష్పముగ చేసి భక్తితో స్వామివారి ప్రతిమ వద్ద నుంచు చుండెడివాడు, అది వానికి నిత్య కృత్యమయ్యెను.

ఆ ప్రాంతమును పరిపాలించు రాజు తొండమానుడు కూడ శ్రీ వేంకటేశ్వరస్వామియందు భక్తి కలవాడు. అతడు ప్రతిదినమును వేంకటాచలమునకు పోయి స్వామివారిని బంగారు పూలతో అర్చించెడివాడు. కొంత కాలమునకు అతడిలో అహంకారము పొడసూపెను. ఆ పక్క రోజు అతడు పూజ చేయుటకు ఉద్యుక్తుడు కాగా, తాను నిన్న పూజించిన బంగారు పూల స్థానమున మట్టిపూలు స్వామివారి వద్ద కనిపించినవి . కారణము అర్ధము కాలేదు. అర్చకులు తానుంచిన బంగారు పూలను అపహరించి మట్టి పూలనుంచుచున్నారని యనుమానించెను. తన భటులను కాపలాగా నుంచెను. రాజు యెన్ని విధములుగా యత్నించినను బంగారుపూల స్థానమున మట్టిపూవులే స్వామివారి యొద్ద నుండెడివి. మహారాజునకు మానసిక వ్యధ పెరిగెను. చింతాపీడితుడైన వానికి శ్రీ వేంకటేశ్వరస్వామి కలలో కనిపించెను. "రాజా! సమీప గ్రామమున భీముడను కుమ్మరియొకడు కలడు. అతడు కుండలు చేయుచున్నను నా స్మరణమును ధ్యానమును విడువని మహాభక్తుడు. వాని భక్తి ప్రభావమున అతడుంచిన మట్టి పూవులు యిచటి నా సన్నిధానమును చేరుచున్నవి. నీవుంచినట్టి బంగారు పూలు అతడుంచిన పూలముందు నిలువలేక అదృశ్యములగుచున్నవి. భక్తిలో అతడు నీకంటె ఉత్తముడు. విచారింపకుము" అని ఊరడించెను.

తనను మించిన భక్తుడొకడున్నాడని స్వామివారు చెప్పినమాటలు  పరిశీలించుటకై వేంకటాచలమునకు సమీపముననున్న పల్లెలలో భటులతో గలసి తిరుగసాగెను. ఒక పల్లెలో సారెపై కుండనుంచి త్రిప్పుచు చేతికి అంటిన మట్టిని పుష్పముగ చేసి సమీపమున నున్న శ్రీ వేంకటేశ్చరస్వామి వారి ప్రతిమకు సమర్పించుచున్న భీముని చూచి ఆశ్చర్యపడెను.

రాజు భీముని సమీపించి "ఓయీ! నీవు స్వామిని మట్టి పూలతో పూజించుట యేల? నీకు పూజకు పుష్పములు దొరకుటలేదా? " అని యడిగెను. భీముడు రాజునకు నమస్కరించి "మీవంటివారు వచ్చుటచే నా యిల్లు పావనమైనది. నేను చదువురాని మూర్ఖుడను స్వామివారిని పూజించుట యెట్లో తెలియనివాడు. దరిద్రుడను. కుండలను చేయనిదే నా కుటుంబమునకు గడువదు. కావున నేనుదయమునుండి సాయంకాలము వరకు కుండలను చేయక తప్పదు. చెతికి అంటిన మట్టినే పుష్పముగ చెసి యిట్లు స్వామివారికి సమర్పించుకొనుచుంటిని" అని  వివరించెను. కుమ్మరివాని మాటలను విన్న రాజు మిక్కిలి ఆశ్చర్యపడెను. కుమ్మరివాని భక్తికి మెచ్చి వానికి నమస్కరించి తన రాజ్యమునకు పోయెను. ఆ తరువాత కొంతకాలమునకు భీముడు సశరీరముగా వైకుంఠము చేరెను. శ్రీ వేంకటేశ్వరస్వామి భీముని భక్తికి మెచ్చి " యికనుండి నా ఉదయం ప్రసాదము మట్టిపాత్రలో నివేదింపవలయునని“ తొండమాను మహారాజునకు కలలో కనిపించి చెప్పెను. ఈనాటికిని స్వామివారి సన్నిధిలోయీ ఆచారమును పాటించుచు “ఓడు” అనే ప్రసాదమును మట్టికుండలతోనే నివేదన చేయుచు ఆరాధించుచున్నారు.

తొండమానుడు శ్రద్ధాభక్తులతో శ్రీ వేంకటేశ్వరస్వామిని అర్చించుచు నిత్యోత్సవములు, రధోత్సవములు సమారాధనలు మున్నగువానిని జరిపించుచు మరుజన్మలో విష్ణులోకమును చేరెను.

## శనైశ్చర - శ్రీ వేంకటేశ సంవాదం

ఒకసారి శనైశ్చరునికి, మానవులెవ్వరూ తనని భక్తితో  సేవించడం లేదనీ, భయంతో మాత్రమే పూజిస్తున్నారనీ విచారం కలిగింది. అప్పుడు వేంకటేశునికి తపస్సు చేయగా ఆయన సాక్షాత్కరించారు.
"స్వామీ! నా పేరువింటే ప్రజలు భయపడుతున్నారు. ఆ భయం పోవడానికి, ఇంక నుంచీ నాకు ప్రీతి అయిన శనివారంనాడు నన్ను ధ్యానించి ఆరాధించి ఆపైన నిన్నుపూజించినవారికి సర్వదేవతలను పూజించిన ఫలం ఆ ఒక్కరోజులోనే రావాలి " అని కోరినాడు.
అందుకు స్వామి చిరునవ్వు నవ్వి, " నీకోరిక సమంజసంగానే వుంది. అసలు నీకూ నాకూ భేదం ఏముంది? ఆరువారాలు దాటాక ఏడవ వారం అంటే ఇష్టపడతావు. నేను ఆరుకొండలు దాటాక ఏడవ కొండమీద వుంటాను. నువ్వు నీల వర్ణుడివి , నేను ఆ వర్ణుడనే , నువ్వు సప్తమ గ్రహానివి, నేను సప్త గిరీశుడను. సామాన్యమానవులకు ఈ విశేష విషయాలు తెలియక నువ్వంటే భయపడుతున్నారు. నినూ నన్నూ వేరుగా చూస్తున్నారు. నువ్వు కోరిన వరాన్ని అనుగ్రహిస్తున్నాను. ఏ భక్తులు  ఏడు శనివారాల పాటు నిన్ను ముందు పూజించి, ఆ తరువాత నన్ను  పూజిస్తూ సప్త శనివార మహావ్రతంగా ఆచరిస్తారో వారు సమస్త శనిదోషాలనుంచీ వారు విముక్తులై సౌఖ్యాన్ని పొందుతారు. ఆయురారోగ్యైశ్చర్యాది సకల శ్రేయస్సులనూ పొందుతారు. ఇందులో సంశయమేమీ లేదు." అని వరమిచ్చాడు.

శౌనకాది మహామునులంతా సూతుడు చెప్పింది విని చాలా ఆనందించి, "ఈ సప్త శనివారవ్రతం ఆచరించి శ్రీనివాసుని అనుగ్రహం పొందిన వారెవ్వరైనా ఉంటే, వారి కథను వినిపించు"మని అతనిని అడిగారు. సూతుడు చెప్పడం ఆరంభించాడు.

## దేవదత్త దంపతుల  శనివార వ్రత కథ

పూర్వకాలం కాంచీపురంలో దేవదత్తుడనే ఒక బ్రాహ్మణుడుండేవాడు. అతడు వేదవేదాంగ పారంగతుడు. అతని భార్య మాలిని. వారిద్దరూ అతిథుల్నీ అభ్యాగతుల్నీ ఆదరిస్తూ గృహస్త  ధర్మాన్ని పాటిస్తూండేవారు. వారికి శ్రీ వేంకటేశ్వరస్వామి ఇలవేలుపు. ఒకనాడు వారింటికి కాశీయాత్ర చేసి వచ్చిన ఒక బ్రాహ్మణోత్తముడు వచ్చాడు. ఆ దేవదత్త దంపతులు ఆయనను సాక్షాత్తు వేంకటేశ్వరస్వామిగా భావించి అతిథి మర్యాదలు చేశారు. భోజనానంతరం ఆ బ్రాహ్మణుడు వారి జాతకాలు పరిశీలించి చూసి, జాతకం ప్రకారంగా దేవదత్తునికి శనిదోషం వల్ల అపమృత్యువు కలిగే సూచనలు కనబడుతున్నాయనీ, ఆ అపమృత్యు దోష పరిహారం కోసం సప్త శనివారవ్రతం చేసి అటు శనైశ్చరుణ్ణీ , ఇటు శ్రీ వేంకటేశ్వరస్వామినీ భక్తిగా ఆరాధించవలసిందనీ చెప్పాడు. "అమ్మా! నీవు శ్రద్ధ వహించి నీ భర్తను కూడా సప్తశనివారవ్రతం చెయ్యడానికి ప్రోత్సహించి నీ సౌభాగ్యాన్ని నిలుపుకోవాలి సుమా!" అని హెచ్చరించాడు. సప్తశనివార వ్రత విధానాన్ని బోధించాడు

దేవదత్తుడు ఆ శనివారం బ్రహ్మ ముహూర్తాన లేచి స్నాన ధ్యానాదులు నిర్వర్తించి, ఇంటిలో ఈశాన్య భాగాన పూజాపీఠం పెట్టి మరడపం వేసి, వేంకటేశ్వరస్వామి చిత్రపటం పెట్టి , నైవేద్యానికి కొబ్బరి కాయలూ, అరటిపళ్ళూ, నల్లద్రాక్షపళ్ళూ, 7 చిమ్మిలి ఉండలూ సిద్ధం చేసుకుని ఉదయం పూజచేసి, ఒక బ్రాహ్మణుని పిలిచి ఆయనకు భోజనము పెట్టి ఆపైన వారు భుజించి మొదటిరోజు వ్రతం యధావిదిగా నిర్వర్తించారు. ఆ విధంగా వరుసగా వారు ఏడు శనివారాల పాటు వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో కొనసాగించారు.

ఏడవ శనివారం వ్రతపరిసమాప్తి చేసి భోజనం చేసి కొంతసేపు శ్రీ వేంకటేశ్వరస్వామి మహిమలు స్మరించుకుంటూ నిద్రించారు. ఆ దంపతుల భక్తిశ్రద్ధలకు, పూజా విశేషాలకూ ప్రసన్నుడై శ్రీ వేంకటేశ్వరస్వామి మాలినీ దేవికి స్వప్నంలో సాక్షాత్కరించి, “ఓ పరమసాధ్వీ ! మీ దంపతులిద్దరూ శ్రద్ధాభక్తులతో చేసిన సప్త శనివార వ్రతానికి నాకు చాలా సంతుష్టి కలిగింది. ఆ వ్రత ప్రభావం వల్ల నీ భర్తకు శనైశ్చరదోషం, అపమృత్యు భయం కూడా తొలగిపోయాయి. అతనికి రాబోయే జన్మలోని ఆయుర్దాయాన్ని ఈ జన్మలోనికి తీసుకువచ్చి ఇతన్ని పూర్ణాయుర్దాయం కలవాణ్ణి చేశాను. మీరిద్దరూ సుఖశాంతులతో ఆనందంగా నూరేళ్ళు  జీవించి ధర్మార్ధ కామమోక్షాలనే నాలుగు పురుషార్థాలూ సాధించుకుంటూ మీ మానవ జన్మను సార్ధకం చేసుకోండి” అని దీవించి అదృశ్యుడైనాడు. వెంటనే ఆమె లేచి భర్తను లేపి తన స్వప్న వృత్తాంతాన్ని వినిపించింది. ఆయనకూడా సంతోషించి భార్యను అభినందించాడు.

ఒక శుభముహూర్తాన ఆ దంపతులిద్దరూ శ్రీ వేంకటేశ్చరస్వామి దర్శనార్థమై తిరుపతి కొండకు వెళ్ళి మొక్కులు తీర్చుకొని ఆ స్వామిని మనసారా స్తుతించి, ప్రసాదం స్వీకరించి తిరిగి వచ్చారు. ఇంటికి వచ్చాక బ్రాహ్మణులను పిలిచి అన్నసంతర్పణ చేసి బ్రాహ్మణాశీర్వాదాలు పొందారు. జీవితాంతం వరకూ యధాశక్తిగా శ్రీ, వేంకటేశ్వరస్వామి సేవ చేస్తూ చివరికి శ్రీ స్వామి సాన్నిధ్యాన్ని పొందారు.

“కలౌ శ్రీ వేంకట నాయకః” అని పెద్దల సూక్తి. కలియుగంలో శ్రీ వేంకటేశ్వరస్వామిని మించిన ఆరాధ్యదైవం లేడు. ఈ సప్త శనివార వ్రతంతో ఆయన నారాధించిన వారికి శనిదోషాలు తొలగి శ్రీ స్వామి అనుగ్రహం లభిస్తుందని సూతుడు శౌనకాది మహామునులకు వినిపించాడు.

శ్రీస్వామి వారికి మిక్కిలి యిష్టమైన యీ శనివార వ్రతమును చేసినవారికి ఉన్న కష్టములు తీరును. గ్రహబాధలు పోవును. సంపదలు భోగములు కలుగును. వారికి వారి కుటుంబమునకు  సర్వ శుభములు కలుగును. శనివారవ్రతము నాచరించినవారికి అసాధ్యమే లేదు. ఈ కలియుగమున శనివారవ్రతము మానవులకు కల్పవృక్షము వంటిది. శనివారవ్రతమును చేసి స్వామివారిని అర్చించి స్తుతించి, యీ కథను చదువుకొనినవారు ధన్యులు. కావున మనము అందరమును యధాశక్తిగ శనివారవ్రతమును ఆచరించి శ్రీవేంకటేశ్వరస్వామి వారి యనుగ్రహమును పొందెదము గాక.

లోకాస్సమస్తాః సుఖినో భవంతు

Nanduri Srinivas Youtube Channel

## **1-Sri *Venkateswara* Avatara Story:**

This story was narrated by *Soota maharshi* along with *Sounaka* and other *maharshis*:

At the inception of *Kaliyuga*, All *maharshis* decided to perform a "*Sathra yaaga*" at *Naimisaranyam* with the will of avoiding "*Kali Dosha*". But they don't know to whom the "*Yagna phala*" need to be dedicated with the question of eligibility. Then the *Maharshi Brughu*, who is a great *tapasvi*, said "he will go to test the eligibility of Brahma, Siva & Vishnu by going to *Satya, Kailasa, and Vaikuntas* repectively". All the *Maharshis* accepted his proposal.

At first *Maharshi* went to *Satyaloka* to test the *Brahma*. But *Brahma* didn't respond for his arrival and not welcomed him. Despite he was enjoying the *Veena nada* of *maa Saraswathi*. With the extreme anger and the feeling of insult, *Brughu* cursed *brahma* that "You didn't accept me, who is a great *tapasvi*, as your guest; In return for your pride you will not have any *poojas* and *rituals* on *bhuloka*".

Then he went to *Kailasa* to test *Sadasiva*. But he was engaged in a happy dance with mother *Bhavani* and didn't recognize *Brughu*. Then *brughu* cursed *Sadasiva* that "You insulted me, who am a great *tapasvi*, hence you will be worshiped on *bhuloka* only in *Linga roopa* instead of *nija roopa*".

Finally, he went to *Vaikunka*. *Hari* laid on *Adhisesha* and was in a debate with mother *Lakshmi*. *Srihari* also didn't recognize the arrival of *Brughu*. With the extreme anger, *Brughu* kicked *Srihari's vakshastala*, which is the home of our mother *mahalakshmi*, with his foot. All the *lokas* were shaked due to this. But *Janardhana* not angered despite he stood up and respected with *Namaskara* to *Brughu*. *Madhava* said "Oh *Maharshi*, *Vaikunta* was blessed with your arrival and regret for my indiscipline". *Maha Vishnu* serviced the legs of *Brughu* with his hands. Then *Brughu's* proudness vanished. *Brughu* said "Oh *Madhava*, No one have the truthful attributes like you in the entire fourteen *bhuvanas*. Please regret my ignorance. You are only the eligible to save the world from the *kali prabhava*, to relieve the difficulties of humans. You have to decent in the *Kaliyuga* as a *avatara*".

After praising *Srihari*, *Brughu* returned to *bhuloka* and said to all *maharshis* “Among the *thrimurthis*, *Achyutha* is the only one eligible to receive the *yagna phala* for his kindness”. After performing *sathra yaga*, the *yagna phala* was dedicated to *Srihari* by all the *maharshis*.

But in *Vaikunta*, *maa Lakshmi* got angered with the act performed by *Srihari* after *brughu* kicked on the *Vakshastala* of Lord *Vishnu* which is her home. She left *Vaikunta* because of feeling that her husband didn’t respect her. Whole *Vaikunta* fell in darkness due to departure of mother. *Srihari* also went in search of *Lakshmi*.

In the meantime, *Bhudevi* came to *Srihari* and told that “the sins on *bhuloka* are unbearable. Please take the *avatara* to make the people’s way to Dharma”. Then *Srinivasa* came to *bhuloka* and nested under a burrow of *Seshadri* hills.

*Akasa Raja*, the ruler of the *Seshadri* Hills, decided to perform “*puthrakamaisti*“ for children. At that time, when he plowing the land he found a golden box. When he opened the box, he found a small baby with *Lakshmi kala*. He named the girl as *Padmavathi* and she grown up with the utmost love from her parents. When she was young, she saw *Srinivasa* and fell in love with him. By knowing the daughter’s intention, *Akasaraja* understood that *Srinivasa* is the decent of Lord *Vishnu* by seeing him and he agreed for their marriage.

*Thomdaman*, who is the brother of *Akasaraja*, became the next king. He wished *Srinivasa* to be on *Tirumala* till the end of Kaliyuga in the name of *Venkateswara*. He built a Temple on *Tirumala* and *Venkateswara* stayed on *Tirumala* along with his consorts , in the form of Salagrama,. Till now *Venkateswara* is there in *Tirumala* by saving the people like Kalpavriksha.

After hearing the story told by sage *Sootha; Sounaka* and remaninng *maharshis* asked *Sootha* to tell the story of any bhakthas who were blessed by the holy anugraha of Lord *Venkateswara*.

## **<u>2.Pot Maker (Kummari) *Bheemu* story:</u>**

A pot maker named *Bheemu* was residing in the region of Tirupathi, who is poor and devotee of Lord *Venkateswara*. Due to his family’s position he was not able to be under the continuous seva of Lord *Venkateswara*. So he placed a small clay idol of lord *Venkateswara* at his working place. He makes flowers

with the clay deposited on his hands at the time of making pots and putting it on the feet of Lord *Balaji* with utmost love. He was habituated to this.

*Thondaman*, who is also the devotee of Govinda, worships everyday with golden flowers at *Tirumala*. After some time the feeling of arrogance developed in him. One day when he went to worship *Balaji*, he found clay flowers at the feet of deity. He didn't understood what happened and doubted the temple priest that they stole the golden flowers and replaced it with clay flowers.

He guarded the temple with guards to find what is happening. But the golden flowers are changing to clay every day. His mental imbalance reached to peak and asked *Balaji* what is the reason. At his dream on that night, *Balaji* told that " Oh King, in the region of *Tirupathi* a pot maker named *Bheemu* is there. He memorizes me every time even in his work. Due to his *bhakti*, the golden flowers are disappearing and the clay flowers are reaching to me. He is superior to you. Don't be sad".

To meet that great devotee of Lord *Balaji* he went to *Tirupathi* along with his guards in search of him. He wondered by seeing the acts performing by *Bheemu* that making clay flowers and putting on the deity's feet.

King asked *Bheemu* "Why you are worshiping with clay flowers instead of flowers?". *Bheemu* greeted the King with *namaskara* and said "Oh King, my house is blessed by your arrival. I am a very poor person. I have to make pots for the whole day for my family. So I am making the clay flowers in the break time and giving to *Balaji*." *Thondaman* was very surprised by his affection towards *Balaji* and returned to his kingdom. After sometime pot maker *Bheemu* was taken to *Vaikunta* by the lord *Venkateswara* with *sasareera*. Lord *Venkateswara* blessed *Bheemu* in the dream of *Thondaman* that "From now my morning *naivedyam* shall be in clay bowl". Since then the *naivedya* named "*Oodu*" is providing to Lord *Balaji* in clay bowl only.

*Thondaman* reached to *Vaikunta* in his next *janma* after worshiping *Balaji* with number of *sevas, rathotsavas* and etc.,

## ***3.Conversation of god Seni and Lord Venkateswara:***

Once god *Seni* doubted the genuineness of *bhakthi* of his devotees towards him. He is of opinion that all his devotees are worshiping him due to fear instead of *bhakthi*. So he went to do *Tapasya* for Lord *Venkateswara*.

*Balaji* appeared before god *Seni*. *Seni* said "Oh Lord, All the devotees fear by hearing my name. To remove that fear, the people who performed a *pooja* on my loving Saturday by memorizing me, then by worshiping you they have to be blessed by all the gods in that one day".

Then *Balaji* said with a smile "Your wish is very natural. But what is the difference between you and me?. You like the last day of the week after completing 6 days. I stay in the 7th hill after the 6 hills. You and I are in the same color of black. You are the 7th planet and I am the 7hills gods (*Sapthagiriswara*). Generally people didn't understand this and they are seeing you & me as different. I am giving you the boon you wished. People who performed "*Saptha Seni*vaara *vratha*" by worshiping you and then me, they will be relieved from all the *Seni doshas*, they live with good health and be happy. There is no doubt in this."

*Sounaka* and remaining *maharshis* were very happy with the story told by the sage *Sootha*. They asked *Sootha* to tell a story of the people who performed this "*Saptha Seni*vaara *vratha*" and blessed by the lord.

*Sootha* narrates the story:

## ***4.Devdatha* couple *Saptha Seni*vaara *vratha* story:**

Once upon a time, in *Kanchipura*, a *brahmana* named *Devdatha* who is a great scholar in vedhas lives with his wife *Malini*. They serve the guest with utmost care and respect by following *Gruhastha dharma*. They are the devotees of lord *Balaji*. One day, a *Brahmin*, who is in *Kashi yatra*, came to their home. *Devdatha* family served the *Brahmin* with care and respect. They felt that the arrived *Brahmin* is the representative of Lord *Balaji*.

After having *prasada*, Brahmin tested the horoscope (*Jathaka)* of *Devdatha*. He came to know that due to *Seni* dosha, *Devdatha* will have a sign of abnormal death (*Apamruthyu).* He proposed the couple to perform the *Saptha Seni*vaara *vratha* to get the blessings of god *Seni* and lord *Venkateswara*. He warned

*Malini* to take care of *vratha* for her husband's safety. He teaches the procedure of *vratha* to the couple.

*Devdatha* wake up at *Brahma muhurtha* on Saturday. After performing the anustaanas, he set up a *pooja* mandapa at north-east place of his house. He arranged *naivedya*, bananas, black grapes, 7 *chimili undalu* and performed *pooja*. After *pooja* they served a Brahmin with a meal and completed the first Saturday's *Vratha*. They completed the *vratha* for the remaining 6 Saturdays like this.

On $7^{th}$ Saturday after performing *vratha* and meal, they slept for some time by hearing the glories of Lord *Balaji*. In the dream of *Malini* Lord *Balaji* said " Oh *Paramasadhvi*, I am very much impressed by the *vratha* performed by you. I am blessing your husband with whole life (*Purnayu*) and stay happy. You both live with happy and fulfill your lives by achieving the *Dharma, Artha, Kama, Moksha*." *Malini* told the blessing of Lord *Venkateswara* to her husband *Devdatha* with happy.

One fine day, they both went to *Tirumala* and had the darshan & prasadams of Lord *Balaji*. After reaching home they proceeded to their daily routines of performing sevas to the guests with care and respect and finally reached to *Vaikunta*.

"Kalau Venkata Nayaka" is the ancient proverb. In this Kaliyuga, Sri *Venkateswara* is the only god to shelter. *Sootha* narrated the story to *Sounaka* and *maharshis* that *Saptha Seni*vaara *vratha* is the only solution for relieving from *Seni doshas* and get the blessing of *Balaji*.

The people who performed this *Saptha Seni*vaara *vratha*, which is most liked by *Balaji*, will be relived from all difficulties, graha *doshas* & blessed with goodness. Impossibilities will not reach them. It is like Kalpavruksha.

So we all, as per our status, perform this *Vratha* and get the blessings of Govinda.

## ***Lokah Samastah Sukhino Bhavantu***